క్లుప్తంగా

ఆర్టీసీ ఎస్ఎంగా నరేంద్రబాబు



ఎస్ఎంగా బాధ్యతలు స్వీకరిస్తున్న నరేంద్రబాబు

శ్రీకాకుళం అర్బన్: ఏపీఎస్ ఆర్టీసీ శ్రీకాకుళం కాంప్లెక్స్ స్టేషన్ మేనేజర్‌గా కె.నరేంద్రబాబు నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్‌లోని ఎస్ఎం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈయన పలాస ఆర్టీసీ డిపోలో డిపో క్లర్క్‌గా పనిచేసి బదిలీపై శ్రీకాకుళం ఒకటో డిపోకు వచ్చారు. ఇక్కడ ఎస్ఎంగా పనిచేసిన వి.శామ్యూల్ వలంటరీ రిటైర్‌మెంట్ సర్వీస్(వీఆర్ఎస్) తీసుకున్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఎస్ఎం వి.శామ్యూల్, ఓపీఆర్ఎస్ సూపర్‌వైజర్ ఎండీఏ బాషా తదితరులు పాల్గొన్నారు.

చినలింగాలవలసలో వైద్య శిబిరం



తనిఖీలు చేస్తున్న వైద్య సిబ్బంది

లావేరు: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పెదలింగాలవలస పంచాయతీ సర్పంచ్ లుకలాపు యశోద అన్నారు. లావేరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామంలో శనివారం ఏర్పాటు చేశారు. శిబిరానికి వచ్చిన వారికి వైద్య సిబ్బంది తనిఖీలు నిర్వహించి మందులు అందజేశారు. సచివాలయం ఏఎన్ఎం సుజాత, ఎంఎల్‌హెచ్‌పీ స్వర్ణలత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాలకు స్పందన



రక్తదానం చేస్తున్న బ్యాంకు సిబ్బంది

శ్రీకాకుళం కల్చరల్: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం పాలకొండ రోడ్డులోని కరూర్ వైశ్యాబ్యాంకు 107వ వార్షికోత్సవం సందర్భంగా 22 మంది సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం నిర్వహించారు. కార్యక్రమంలో మేనేజర్ రత్నరాజేష్ తదితరులు పాల్గొన్నారు. మాగంటి మురళీమోహన్ జన్మదినం సందర్భంగా బలగ వద్ద జయభేరి గ్రూప్ ఆధ్వర్యంలో 23 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శాంతారావు, రెడ్‌క్రాస్ ప్రతినిధులు పెంకి చైతన్యకుమార్, కె.సత్యనారాయణ, ప్రకాష్, సుజాత పాల్గొన్నారు.

గోరుముద్ద పరిశీలన

జి.సిగడాం: మండల కేంద్రంలోని ఎంపీపీ పాఠశాలలో అమలవుతున్న జగనన్న గోరుముద్ద పథకాన్ని ఎంఈవో అరసాడ రవి శనివారం పరిశీలించారు. మెనూ ప్రకారం పిల్లలకు భోజనం పెట్టాలని నిర్వాహకులకు సూచించారు. ఆట, పాటలతోనే పాఠాలు బోధించాలని ఉపాధ్యాయ సిబ్బందికి సూచించారు. ప్రధానోపాధ్యాయుడు చీర రాము, సిబ్బంది ఉన్నారు.


'జగనన్న సురక్ష 'ను విజయవంతం చేయాలి

జి.సిగడాం: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో పని చేస్తున్న కార్యదర్శులు, వీఆర్వోలు, వలంటీర్లు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు అన్నారు. మండలాభివృద్ధి కార్యాలయంలో జగన న్న సురక్ష కార్యక్రమంపై శనివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలు, అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే వాటిని పరిశీలించి పరిష్కారం చేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ ఎస్.నిర్మల, ఆర్ఐ రామచంద్రరావు ఉన్నారు.

బీఎల్‌వోలతో సమావేశం

జి.సిగడాం: బూత్‌లెవల్ అధికారులు (బీఎల్‌వో) సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి పి.మురళీకృష్ణ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్‌వోలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల అధికారుల ఆదేశాలను పాటించాలన్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితాను పరిశీలించాలన్నారు. తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు, డీటీలు నిర్మల, హనుమంతురావు ఉన్నారు.

విద్యార్థికి అభినందనలు



ఆశిష్‌ను అభినందిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): నీట్‌లో ఆలిండియాలో 57వ ర్యాంకు సాధించిన నగరానికి చెందిన పొట్నూరు ఆశిష్‌ను శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత్రి సీమా అభినందించారు. హైదరాబాద్‌లో శనివారం ఘనంగా సత్కారం చేశారు. తల్లిదండ్రులు డాక్టర్ సూర్యం, తల్లి ఆశాలతను అభినందించారు.

అవతార వైభవం

జగన్నాథుని రథయాత్ర ఉత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. శనివారం జగన్నాథ స్వామివారు పలు అవతారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా.. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

–శ్రీకాకుళం కల్చరల్



గుజరాతీపేటలో రామావతారంలో జగన్నాథుడు



ఇలిసిపురంలో జగన్మోహినిగా..



పాండ్రంగివీధిలో వేంకటేశ్వర స్వామిగా..



మొండేటివీధిలో వెంకన్నగా..



గార: పల్లిపేటలో వేంకటేశ్వరస్వామి అవతారంలో..

అర్హతే ప్రామాణికంగా సంక్షేమం వర్తింపు

- ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్
- ధర్మవరంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

ఎచ్చెర్ల క్యాంపస్:

అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను వర్తింపజేయడమే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని 119వ రోజైన శనివారం ధర్మవరం గ్రామ సచివాలయం పరిధిలో నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని వివరించారు. ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధిని తెలియజేసి బ్రోచర్లను అందజేశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాలుగేళ్లలో కులం, మతం, వర్గం, పార్టీ చూడకుండా అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమాన్ని చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఇంటి స్థలాలు, ఇళ్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. ప్రతిపక్షాలు, పచ్చ మీడియా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. గతంలో జన్మభూమి కమిటీల పేరుతో పచ్చ పార్టీ వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలు అందజేసిన టీడీపీ ఇప్పుడు సంక్షేమం అమలు తీరు చూసి ఓర్వలేక పోతుందన్నారు. ప్రజల సంపూర్ణ మద్దతు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అవకాశం ఇచ్చేందేకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు మాడుగుల మురళీధర్‌బాబా, ఎస్ఎంపురం పీఏసీఎస్ అధ్యక్షులు సనపల నారాయణరావు, జేసీఎస్ ఇన్‌చార్జి మూగి శ్రీరాములు, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క కృష్ణమూర్తి, స్థానిక నాయకులు, మండల విప్ బగ్గు రాజారావు, అల్లు సూర్యనారాయణ, గురువు రామారావు, హౌసింగ్ ఏఈ రాజేంద్రప్రసాద్, వ్యవసాయ అధికారి సురేష్, పీఆర్ ఏఈ సూర్యచంద్ర, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దివ్య, వెలుగు ఏపీఎం రాంమూర్తి, ఉపాధిహామీ పథకం ఏపీవో శోభాదేవి పాల్గొన్నారు.



ప్రజలకు సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

శ్రీకాకుళం పాతబస్టాండ్: ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. జిల్లా కోర్టు భవనంలోని నూతన బార్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ని సూర్యారావు ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి ఎం.అనూరాధ నేతృత్వంలో ఉచిత వైద్య, రక్తదాన, దంత వైద్య శిబిరాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్దానం ప్రాంతంలో ఇప్పటి వరకు తొమ్మిది వైద్య శిబిరాలు నిర్వహించామని, కోర్టు ఆవరణలో కూడా మెడికల్ క్యాంపు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ప్రాణదాన ఫౌండేషన్ ట్రస్ట్, మెడికవర్ హాస్పిటల్, సంజన డెంటల్ కేర్ హాస్పిటల్ వైద్యులు సుమారు 250 మందికి వైద్యసేవలు అందించి మందులు అందజేశారు. న్యాయవాదులు లయిన్స్ క్లబ్ బ్లడ్ బ్యాంకుకు 13 యూనిట్ల రక్త దానం చేశారు. కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి కె.శ్రీదేవి, 3వ అదనపు జిల్లా జడ్జి పి.భాస్కరరావు, నాలుగో అదనపు జిల్లా జడ్జి ఫణికుమార్, సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి ఎం.అనురాధ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శారదాంబ, శ్రీవిద్య భరణి కందికట్ల రాణి, బార్ అసోసియేషన్ కార్యదర్శి పి.రాము, బీసీ న్యాయవాదుల సంఘం ప్రతినిధులు ఆగూరి ఉమామహేశ్వరరావు, చౌదరి లక్ష్మణరావు, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా

సీఎం జగన్ ప్రభుత్వంలోనే అభివృద్ధి

రణస్థలం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో గ్రామాల్లో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. వెంకటరావుపేట గ్రామం నుంచి వయా ఉప్పివలస మీదుగా 2.2 కిలోమీటర్లు మేర రూ. 1.36 కోట్లు వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత టీడీపీ ప్రభుత్వంలో ఎన్నికల ముందు శంకుస్థాపనలు చేసి వదిలేసిన పనులను వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం శరవేగంగా పూర్తి చేస్తుందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం చేపట్టిన గ్రామాల్లో రూ. 20 లక్షలతో అభివృద్ధి పనులు విస్తృతంగా చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో పీఆర్ డీఈ ధర్మారావు, ఏఈ పోలినాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, నాయకులు లంకలపల్లి ప్రసాద్, మహంతి పెదరామినాయుడు, చిల్ల వెంకటరెడ్డి, పిల్ల ఆనందరావు పాత్రుడు, గొర్లె అప్పలనర్సునాయుడు, కొత్తకోట్ల పరిసినాయుడు, కొత్తకోట్ల లక్ష్మనాయుడు, బోర సత్యం, గురాన చిరంజీవి ఉన్నారు.



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కిరణ్‌కుమార్

రైతులకు పంట రుణాలు

లావేరు: లావేరు పీఏసీఎస్ ద్వారా 2023–24 ఆర్థిక సంవత్సరానికి అర్హులైన రైతులకు పంట రుణాలు మంజూరు చేయనున్నట్టు అధ్యక్షుడు బూరాడ చిన్నారావు, సీఈవో మీసాల సత్యనారాయణ తెలిపారు. తమ కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ.. ఇంతవరకూ పీఏసీఎస్ ద్వారా రుణాలు తీసుకోని రైతులకు పంట రుణాలు మంజూరు చేయనున్నట్టు పేర్కొన్నారు. ఎకరాకు రూ. 40 వేల వరకూ రుణం అందిస్తామన్నారు. వడ్డీ ఏడు శాతం ఉంటుందన్నారు. సమావేశంలో పీఏసీఎస్ ఉద్యోగులు రవి, పుణ్యవతి ఉన్నారు.



మాట్లాడుతున్న పీఏసీఎస్ అధ్యక్షుడు చిన్నారావు

మొక్కలే జీవకోటికి ప్రాణాధారం



మొక్కలు నాటుతున్న ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: మొక్కలు జీవకోటికి ప్రాణాధారమని జేసీఐ ప్రతినిధులు పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా న్యూకాలనీలో గీతాశ్రీకాంత్ ఫౌండేషన్, జేసీఐ శ్రీకాకుళం సన్ రైజర్స్ ఆధ్వర్యంలో శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్‌ను అరికట్టేందుకు ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతతో మొక్కలు నాటి పరిరక్షించాలన్నారు. శుభకార్యాల సమయంలో మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలన్నారు. డాక్టర్ యార్లగడ్డ గీతాశ్రీకాంత్,రచయిత్రి పత్తి సుమతి, న్యాయవాది కొంక్యాన సుభాష్, జేసీఐ ప్రతినిధులు దూసి సంతోష్, అమ్మ మెస్ శ్రీను, శిమ్మ నాగేశ్వరరావు, వారణాసి గాయత్రిప్రసాద్, రామ, యువ వలంటీర్స్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాల స్వీకరణ

రణస్థలం: ఎచ్చెర్ల నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, క్రమబద్ధీకరణ వంటి పలు అభ్యంతరాలను స్వీకరించినట్టు నియోజకవర్గ ఎన్నికల అధికారి పి.మురళీకృష్ణ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, హేతుబద్ధీకరణ వంటి అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఉన్న 309 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓటర్ల జాబితా సవరణలపై, ఓట్లు తొలగింపు, పోలింగ్ కేంద్రాల్లో చేర్పులు మార్పులపై పలు సూచనలు చేశారు. సమావేశంలో తహసీల్దార్లు సనపల కిరణ్‌కుమార్, దిలీప్ చక్రవరి, పప్పల వేణుగోపాల్, సత్యనారాయణ, ఎన్నికల డీటీ శ్రీనివాస్, పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతులకు వ్యవసాయ సలహాలు

ఎచ్చెర్ల క్యాంపస్: సంతసీతారాంపురంలోని సైక్ వ్యవసాయ కళాశాల, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రైతులకు వ్యవసాయ కళాశాల నుంచి నిర్వహించిన ఫోన్ ఇన్ లైవ్ ద్వారా పంటల సాగుపై మెలకువలు వివరించారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.మోష, నిపుణులు శ్రావని, మనోజ్‌కుమార్, రాజ్‌కుషి పాల్గొని రైతుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ప్రధానంగా వరి, పత్తి, మొక్కజొన్న సాగుపై రైతుల నుంచి ప్రశ్నలు వచ్చాయి. నిరంతరం రైతులకు వ్యవసాయ సమాచారం ఫోన్‌లో తెలియజేస్తామని, సంప్రదించే రైతులకు సూచనలు ఇస్తామన్నారు.



ఫోన్ ఇన్‌లైవ్‌లో రైతులకు సూచనలు ఇస్తున్న డాక్టర్ కె.మోష

'జగనన్న సురక్షపై అవగాహన

గార: మండలంలో వాడాడ, బూరవిల్లి సచివాలయాల్లో జగనన్న సురక్ష పథకం ప్రారంభానికి ముందే వారం రోజుల పాటు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఇంటింటికి తిరిగి సమాచారం సేకరిస్తారని తహశీల్దార్ జెన్ని రామారావు, ఎంపీడీఓ సంజీవ రమణయ్య తెలిపారు. ఈ మేరకు శనివారం వాడాడ పంచాయతీలో సర్వే చేపట్టారు. ప్రభుత్వం సూచించిన 13 రకాల సేవలపై వివరాలు సేకరించారు. వీరికి ఈ నెల 1న సర్టిఫికెట్లు మంజూరవుతాయని అధికారులు తెలిపారు. రెండు సచివాలయాలు వద్ద ఆధార్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సుంకాన సురేష్, మళ్ల చిన నారాయణమూర్తి పాల్గొన్నారు.



సర్వేలో పాల్గొన్న ఎంపీడీవో సంజీవ రమణయ్య

యువతకు ఆదర్శం రేష్మ

శ్రీకాకుళం న్యూకాలనీ: ప్రతిష్టాత్మకమైన కమ్యూనిటీ సర్వీస్ అవార్డు అందుకున్న ఉప్పాడ రేష్మ.. శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ (అటానమస్) కళాశాలకు గర్వకారణంగా నిలిచిందని ప్రిన్సిపాల్ డాక్టర్ కణితి శ్రీరాములు పేర్కొన్నారు. కళాశాలలో శనివారం జరిగిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కమ్యూనిటీ సర్వీస్ అవార్డుకు ఎంపికై సీఎం జగన్ చేతులమీదుగా అవార్డు అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పైడి శంకర్‌నారాయణ, అకడమిక్ కోఆర్డినేటర్ చింతాడ కృష్ణారావు, ఎన్ఎస్ఎస్ పీవో ఎస్.మాధవీలత, ఎస్.రుద్రమదేవి, అధ్యాపకులు పాల్గొన్నారు. విజయవాడలో జూన్ 20న జగనన్న ఆణిముత్యాల పేరిట జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఉప్పాడ రేష్మ ఘన సత్కారం అందుకుంది. రూ.75వేల నగ దు బహుమతి, మెడల్, ప్రశంసాపత్రాన్ని అందుకుంది. రేష్మ ప్రస్తుతం శ్రీకాకుళం మహిళా డిగ్రీ కళా శాలలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ తృతీయ సంవత్స రం చదువుతోంది.



శ్రీకాకుళం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీరాములు, లెక్చరర్లతో రేష్మ

మానవ అక్రమ రవాణా నిర్మూలనకై..

సోంపేట మండలం డొంకూరు గ్రామానికి చెందిన ఉప్పాడ ధర్మారావు, రోహిణి దంపతులు చిన్నకుమార్తె రేష్మ. రెడ్‌రోప్ అనే స్వచ్ఛంద సంస్థతో కలిసి మానవ అక్రమ రవాణా నిర్మూలనపై వినూత్నమైన ఆలోచనలు చేసింది. ఏపీ ఉన్నత విద్యామండలి నిర్వహించిన సామర్థ్యపు పురస్కారాల (అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్సీ) పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా 750 మందికిపైగా విద్యార్థులు పోటీపడ్డారు. అందులో 12 మందిని మాత్రమే ఎంపి క చేయగా.. అందులో కమ్యూనిటీ సర్వీస్ విభాగంలో స్వయం ప్రజ్ఞను ప్రదర్శించిన ఉప్పాడ రేష్మ ఒకరు.

'మాజీ సైనికుల సమస్యలు పరిష్కరించాలి'

శ్రీకాకుళం రూరల్: మాజీ సైనికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా మాజీ సైనికుల సమాఖ్య అధ్యక్షుడు కటకం పూర్ణచంద్రరావు, జనరల్ సెక్రటరీ రామారావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మాజీ సైనికులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జీఓలు 57,191,175 ప్రకారం ఆంధ్రప్రదేశ్ సబ్ ఆర్డినేట్ రూల్స్ మార్చి న్యాయం చేయాలని వారు కోరారు. ఇప్పటికే మాజీ సైనికులకు ఇస్తున్న రిజర్వేషన్‌ను 2 నుంచి 10 శాతానికి పెంచాలని వారు ప్రభుత్వానికి విన్నవించారు. ఇతర రాష్ట్రాలు వలే మన రాష్ట్రంలో కూడా లక్షకు పైగా మాజీ సైనికులు ఉన్నారని వారి కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా భూ సమస్యలపై వస్తున్న లా అండ్ ఆర్డర్ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక సెల్‌ను ఏర్పాటు చేయాలని వారు ఆ ప్రకటనలో కోరారు.

రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



ఎచ్చెర్ల క్యాంపస్: వరి విత్తనాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రభుత్వం రైతుల ప్రయోజనానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న రాయితీలు, ఆర్‌బీకే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్‌లో భాగంగా ధర్మవరంలో రాయితీపై అందజేస్తున్న వరి, పచ్చిరొట్ట, పొలం గట్లపై సస్యరక్షణగా కంది విత్తనాలను శనివారం అందజేశారు. పొలం బడుల్లో పాల్గొని మెలకవులు తెలుసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి, వ్యవసాయ శాఖ ఏడీ బగ్గు రజని, వ్యవసాయ అధికారి వై.సురేష్, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు బొడ్డేపల్లి సుధాకర్ పాల్గొన్నారు.

లావేరు: మురపాక గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో విత్తనాల పంపిణీ జరిగింది. మురపాక సచివాలయం కన్వీనర్ బాలి శ్రీనివాస నాయుడు, అగ్రికల్చర్ అసిస్టెంట్ వంశీ, నాయకులు పెయ్యల లక్ష్మణరావు, పిసిని రాంబాబు పాల్గొన్నారు.

రణస్థలం: పిషిని పంచాయతీ పతివాడపాలెం గ్రామంలో వరి విత్తనాలను రాయితీపై రైతులకు అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ మాట్లాడుతూ.. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రైతులు విత్తనాలు, ఎరువుల కోసం చాలా ఇబ్బందులు పడేవారన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని చెప్పారు. కార్యక్రమంలో ఏడీఏ వి.శ్రీనివాసరావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పైడి శ్రీనివాసరావు, ఏవో డి.విజయభాస్కర్, సర్పంచ్ రెడ్డి విశ్వేశ్వరరావు, నాయకులు మైలపల్లి కామరాజు, చిల్ల వెంకటరెడ్డి, శ్రీరామూర్తి, పతివాడ సత్యం, కొలగాన రమణ, దన్నాన శ్రీనివాసరావు, బొంతు వెంకటేష్, మింది శ్రీనివాసరెడ్డి, వంజరాపు శ్రీరామూర్తి, పతివాడ శేఖర్ ఉన్నారు.

మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

జి.సిగడాం: జి.సిగడాం మోడల్ పాఠశాలలో మిగులు సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నా శామ్యేల్ లంక శనివారం తెలిపారు. 7వ తరగతిలో ఎనిమిది, 8వతరగతిలో ఐదు, 9వ తరగతిలో రెండు సీట్లు ఖాళీగా ఉన్నట్టు చెప్పారు. ఈనెల 26వతేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బెహరా మనోవికాస కేంద్రానికి వితరణ

శ్రీకాకుళం కల్చరల్: హౌసింగ్ బోర్డు కాలనీలోని బెహరా మనోవికాస కేంద్రానికి బత్తుల కుసుమాంబ జ్ఞాపకార్థం మనుమలు, మనుమరాళ్లు శనివారం ఇన్వర్టర్‌ను విరాళంగా అందజేశారు. కేంద్రం నిర్వాహకురాలు శ్యామల, దాతలు కృష్ణవేణి, శారద, భవాని, విజయ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

విధులు సక్రమంగా నిర్వహించాలి

లావేరు: కాంట్రాక్టు ఉపాధ్యాయులు సక్రమంగా విధులు నిర్వహించాలని ఎంఈవో–1, 2 ఎల్. ఈశ్వరరావు, ఎం.మురళీకృష్ణారావు అన్నారు. బదిలీల్లో భాగంగా డీఎస్సీ 2008, 1998 కాంట్రాక్టు ఉపాధ్యాయులు 17 మందిని మండలానికి కేటాయించారు. కౌన్సెలింగ్ ద్వారా వివిధ పాఠశాలల్లో కేటాయిస్తూ శనివారం జాయినింగ్ ఆర్డర్లను అందజేశారు. ఎంఐఎస్ మండల కోఆర్డినేటర్ జి.చంద్రశేఖర్, సీవో ఎస్.నాగరాజు ఉన్నారు.